క్లుప్తంగా

ప్రత్యేక అలంకరణలో విజయగణపతి


విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

పరామర్శ..


సాధ్వీమణిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మీసాల సాధ్వీమణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం నిద్దాం గ్రామానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీని పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మీసాల రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, డకర సురేష్, మంతిన శ్రీనివాసరావు ఉన్నారు

దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు


కేకేపేటలోని లలితాదేవి అలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని దుర్గాదేవి ఆలయాల్లో, మండపాల్లో శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. కుశాలపురం, కొయిరాళ్ల, కేకేపేట ఆలయాల్లో, ఎచ్చెర్ల, పూడివలస, లింగాలపేట, చిలకపాలెం, యాతపేట గ్రామాల్లోని మండపాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

రంగనాథునికి అష్టోత్తర పుస్తకార్చన


అష్టోత్తర పుస్తక పూజ

శ్రీకాకుళం కల్చరల్: పట్టణానికి చెందిన కాశిని వెంకటేశ్వరరావు రచించిన శ్రీరంగనాథ శరణం పుస్తకాలతో చిత్తూరులోని సంతపేటలో ఉన్న రంగనాథస్వామి ఆలయంలో అష్టోత్తర పుస్తకార్చనలు నిర్వహించారు. 108 పురాణ ప్రసిద్ధ దేవాలయాల సమాహారంతో పుస్తకం రాసినట్లు రచయిత తెలిపారు.

జల్ జీవన్ మిషన్ పనుల పరిశీలన


నక్కపేటలో జల్‌జీవన్ మిషన్ పనులను పరిశీలిస్తున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మండలంలో జల్ జీవన్ మిషన్ ద్వారా చేపడుతున్న ఇంటింటికీ కుళాయి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనుల సమయంలో ప్రజలు సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. సీతంపేట, నక్కపేట గ్రామాల్లో చేపడుతున్న జల్‌జీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భూపతి సురేష్‌కుమార్, పొగిరి అప్పలనాయుడు, లోలుగు సూరిబాబు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞానం


శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: చదువుతోనే విద్యార్థులకు పఠనా సామర్థ్యం పెరుగుతుందని జిల్లా గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్. శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తిలు పేర్కొన్నారు. కేంద్ర గ్రంథాలయంలో దసరా సెలవుల శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలతో జ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమములో సిబ్బంది పి.రామ్మోహన్, సరోజిని పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం


లావేరు: పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


ఎచ్చెర్ల క్యాంపస్: రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


రణస్థలం: వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


జి.సిగడాం: ఆనందపురంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

లావేరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బుడతవలసలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. రోగుల నమోదు, రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీని పరిశీలించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, సర్పంచ్ రౌతు సురేంద్ర పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

జి.సిగడాం: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఆనందపురం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, వైస్ ఎంపిపి తోలేటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి..

రణస్థలం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని జే.ఆర్.పురం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అని అన్నారు. డీఎల్‌పీఓ వాసుదేవరావు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట..

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజారోగ్యానికి ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. తమ్మినాయుడుపేట గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులు సంఖ్య, ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, స్థానిక సర్పంచ్ పంచాది భూదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుగుబెల్లి దివాకర్, సనపల సూరిబాబు పాల్గొన్నారు.

గార: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం అంపోలు సచివాలయం పరిధిలో నిర్వహించిన శిబిరంలో ఆయన మాట్లాడారు. నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ జయరాం, మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, ఎంపీడీపీ సంజీవ రమణయ్య, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. నైరా గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు మూకళ్ల తాతబాబు, వైస్ ఎంపీపీ బొబ్బాది చంద్రమౌళి, పార్టీ నాయకులు ఓటుపల్లి కృష్ణ, ఇనుముల జనార్దనరావు గంగు నరేంద్రకుమార్, యజ్జల గురుమూర్తి పాల్గొన్నారు.


గార: పోషకాహార కిట్‌ను అందజేస్తున్న నాయకులు, అధికారులు


శ్రీకాకుళం రూరల్: ఈసీజీ పరీక్షలను పరిశీలిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

27న తుది ఓటర్ల జాబితా విడుదల


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి మురళీకృష్ణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 309 పోలింగ్ బూత్‌ల వివరాలు, తుది ఓటర్ల జాబితాను ఈ నెల 27న విడుదల చేస్తామని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితా, పోలింగ్ బూత్‌ల హేతుబద్ధీకరణపై మంగళవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 2,39,475 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. జే.ఆర్.పురం ప్రాథమిక పాఠశాల నుంచి హైస్కూల్‌కు పోలింగ్ కేంద్రాన్ని మార్చడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగుల కోసం ర్యాంపులు ఇలా అన్ని మౌలిక వసతులు పరిశీలించన తరువాతే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదు వందల ఓటర్లు దాటిన, పాత పోలింగ్ కేంద్రానికి మూడు కిలో మీటర్లు దూరం ఉన్న గ్రామాలకే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం తహసీల్దార్లు సత్యనారాయణ, దిలీప్‌చక్రవర్తి, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

99 శాతం ఈకేవైసీ పూర్తి


మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

జి.సిగడాం: మండలంలో 99 శాతం మేర ఈకేవైసీ పూర్తిచేశామని రణస్థలం వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు బోర్డు సభ్యులు, సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వచ్చే రబీ సీజన్‌కు సంబంధిత సిబ్బంది సిద్ధం కావాలన్నారు. రైతులు పండించే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులు రైతులు సాధించవచ్చన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, మండల వ్యవసాయశాఖ అధికారి వై.శారద, ఏఈఓలు కంబాల జగదేశ్వరరావు, కె.అప్పారావు, అలుగోలు లక్ష్మీనారాయణ, కుమరాపు సుగణాకరరావు, ముంతా హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలగ కులస్తుల ఆత్మీయ కలయిక

జి.సిగడాం: మండలం పరిధిలో నాగులవలస గ్రామంలో జి.సిగడాం మండలం, విజయనగరం జిల్లా సంతకవిటి మండలానికి చెందిన తెలగ కులస్తుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు నాగులవలస సర్పంచ్ బత్తుల వెంకటకృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని సర్పంచ్, సంఘం నాయకులు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర తెలగ సంఘం నాయకుడు పల్లంటి వెంకటరమణ (పీవీఆర్) హాజరవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న రామ్‌మనోహర్ నాయుడు

శ్రీకాకుళం(పీఎన్ కాలనీ): నగర కార్పొరేషన్ పరిధిలోని న్యూకాలనీలో రూ.1.50 కోట్లతో నిర్మితమవుతున్న నూతన రోడ్లను వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావు హయాంలోనే నగరం అభివృద్ధి చెందుతోందన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎచ్చెర్ల క్యాంపస్: దసరా సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి బయట ప్రాంతాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎస్‌ఐ వి.సత్యనారాయణ అన్నారు. ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో ఆయన మంగళవారం మాట్లాడారు. జాతీయ రహదారికి అనుకుని ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. తళాలు వేసే సమయంలో ఇంటిలో బంగారం, వెండి ఆభరణాలు, నగదు ఉంచవద్దని సూచించారు. విలువైన వస్తువులు భద్రపర్చుకోవాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపార సంస్థలు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో తాళాలు వేసిన ఇళ్లు, మూసి ఉన్న దుకాణాలే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి తిరువీధి


విజయదుర్గ ఆలయం వద్ద కలశాలతో మహిళలు


కాలభైరవాలయం వద్ద ఊరేగింపు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ముత్రాట్లు సమర్పించారు. బలగ నాగావళి తీరంలో ఉన్న బాలాత్రిపుర కాలభైరవాలయంలో అమ్మవారిని గాయత్రీ మాతగా అలంకరించారు. 108మంది మహిళలు లలితా పారాయణ చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు.

చదువుతోనే పేదరికం దూరం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సూర్యచంద్ర

శ్రీకాకుళం న్యూకాలనీ : పేదరికం చదువుతోనే అంతమవుతుందనే సత్యాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు అన్నారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాలలో అర్ధశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పేదరికం నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమ పథకాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి టి.ఆదిలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, ఎస్.చిన్నారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'నా భూమి-నా దేశం' ర్యాలీ



శ్రీకాకుళం రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాభూమి–నా దేశం ర్యాలీ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు పంచాయతీల్లో సేకరించిన మట్టిని ఈ నెల 28న ఢిల్లీలో ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగే కలశ యాత్ర కార్యక్రమం ముగింపు సభకు తీసుకెళ్లనున్నట్లు నెహ్రూ యువకేంద్ర పరిపాలనాధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహన్, రఘు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల మండలంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నా భూమి..నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉండాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన నీరు, గాలి, నేల అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంపీడీఓ రమాదేవి, ఈఓపీఆర్డీ కె.ఈశ్వరి, నాయకులు మూగి శ్రీరాములు, నేతింటి సత్యనారాయణ, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రణస్థలం మండలంలో..

రణస్థలం: స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని నా మట్టి–నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నేల తల్లికి నమస్కరించుకోవడం, స్వాతంత్ర వీరులకు వందనం సమర్పించడం ఎంతో పుణ్యమన్నారు. మండల వ్యాప్తంగా సేకరించిన మట్టిని పట్టుకుని ప్రతిజ్ఞ చేశారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఎంపీడీఓ రమణమూర్తి, ఏఓ ధనుంజయరావు, ఎంఈఓ అల్లాడ త్రినాథరావు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు చిల్ల వెంకటరెడ్డి, చినరామినాయుడు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, అధికారులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి, అధికారులు


రణస్థలం: ర్యాలీలో పాల్గొన్న అధికారులు, నాయకులు

అన్నపూర్ణగా విజయదుర్గ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి మంగళవారం అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండపాల్లో భవానీ భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

– శ్రీకాకుళం కల్చరల్


మొండేటివీధిలో అన్నపూర్ణగా లలితాదేవి


లలితాదేవి ఉత్సవమూర్తుల ఊరేగింపు


పాండ్రంగివీధిలో లలితా సహస్రనామ పారాయణ చేస్తున్న మహిళలు


నీలమ్మతల్లికి కాగడామల్లెలతో పూజలు


నానుబాలవీధిలో అన్నపూర్ణగా విజయదుర్గ


ఉమాదేవికి సహస్ర చామంతులతో అర్చన


అయ్యప్ప ఆలయంలో మహాలక్ష్మికి పూజలు


గుడివీధిలో రాజరాజేశ్వరీదేవి అలంకరణ


గాయత్రిగా దుర్గామహాలక్ష్మీ